# విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్

**పత్రికా ప్రకటన** తేది.07-03-2017.

మార్చి-8, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, 07.03.2017న విజయవాడ నగర మహిళా పోలీసులు, మహిళామిత్ర కమిటీ మెంబర్లు, నర్సింగ్ స్టూడెంట్స్, కాలేజి విద్యార్థులు, మరియు వాసవీ మహిళా మండలి వారు సాయంత్రం 7 గం॥ల నుండి 9 గం॥ల వరకు, ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుండి శేషసాయి కళ్యాణ మండపం వరకు " వాక్ ఫర్ ఉమెన్ " కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీ నందు 1000 మంది మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

మహిళలు, అన్ని రంగాల్లో తమ ఉనికిని చాటుకోవడమే కాకుండా, పలు రంగాలను శాసిస్తున్నారు ఇటు కుటుంబ వ్యవహారాలను చక్క బెట్టడమే కాకుండా, ఉద్యోగాలు చేస్తూ తమ శక్తిని నిరూపించుకున్నారు. మహిళలు అబలలు కాదు సబలలు అని చాటి చెప్పారు.

ఈ ర్యాలీలో జాయింట్ సి.పి. శ్రీ హరికుమార్ ఐ.పి.యస్. గారు, డిప్యూటీ పోలీస్ కమీషనర్లు, శ్రీ జి.వి.జి.అశోక్ కుమార్ ఐ.పి.యస్. గారు, శ్రీ పాలరాజు ఐ.పి.యస్. గారు, క్రాంతిరాణా టాటా ఐ.పి.యస్.గారు, శ్రీమతి శ్రావణ, ఎ.సి.పి నార్త్, శ్రీమతి సహెరా ఇనస్పెక్టర్ నున్న, ఇతర ఎ.సి.పి, విజయవాడ సిటి ఇనస్పెక్టర్స్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

---xx---